సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 349 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 03-03-2026

బాణసంచా ప్రమాదాల నివారణపై
శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలని సూచన

విజయవాడలో మధ్యవర్తిత్వంపై
రాష్ట్రస్థాయి సదస్సు

ముఖ్య అతిథిగా హాజరైన
సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

జస్టిస్ సిటీలో అంతర్జాతీయ
స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం

న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు
ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా
తీర్చిదిద్దుతున్నామని వెల్లడి

రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు.

ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## ప్రజల్లో 90 శాతం

# సంతృప్తి ఉండాల్సిందే

ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80-90 శాతం సంతృప్తి ఉండాలి

అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు

దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్స్ మరమ్మతులకు ఆదేశం



రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

## భారత్ ఎప్పుడూ

# శాంతికి కట్టుబడి ఉంటుంది

దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలనేది
మన దేశ విధానమని వ్యాఖ్య
పశ్చిమాసియా దేశాలలో ఉన్న మన పౌరుల
భద్రతపై కేంద్ర అప్రమత్తంగా ఉందన్న ప్రధాని

పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మన దేశ చిరకాల విధానమని ఆయన గుర్తుచేశారు.



పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మిగతా 2లో

## 'బీఆర్ నాయుడు నీలాంటి వాడిని మనిషిలా కూడా చూడను'



- అశ్లీల వీడియో బయటపడితే డీప్ ఫేక్ అనడం సిగ్గుచేటు: భూమన
- ఆయనో కామ నాయుడు.. సకల కళావల్లభుడు
- శ్రీవారికి సేవ చేసే అవకాశం వస్తే ఆలయంలో రాజకీయాలు చేశాడు
- వైఎస్ జగన్‌పై ఆయన చేసిన తప్పుడు ప్రచారానికి దేవుడే శిక్ష విధించాడు
- దేవుడిని రాజకీయాల్లోకి లాగే వారంతా ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలి

'బీఆర్ నాయుడు నువ్వు నా కాలి గోటికి కూడా సరిపోవు. బీఆర్ నాయుడు నీలాంటి వాడిని మనిషిలా కూడా చూడను'అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మిగతా 2లో

## బీఆర్ నాయుడు తప్పు చేసి

# అదిరేది లేదు.. బెదిరేది లేదంటారా?

శానా కాలం యాదుంటది!

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపాటు

తన అక్రమ సంబంధాలతో సమాజానికేం నష్టం అంటూ బరితెగింపు

సీఎం చంద్రబాబు ఆయనతో రాజీనామా చేయించాలి

డీప్ ఫేక్ వీడియోలంటూ ఇప్పటికీ కాపాడాలని చూడటం సిగ్గుచేటు

నాయుడుకు టీటీడీ చైర్మన్ పదవి పోయేకాలం దగ్గర పడింది



కామంతో కళ్లు మూసుకు పోయి, తప్పు చేసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాల్సింది పోయి, అదిరేది లేదు.. బెదిరేది లేదని కోట్లాది మంది భక్తులను ఉద్దేశించి చెప్పడం అత్యంత దారుణమని మిగతా 2లో

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన

# ఏపీ ప్రజలు ఆందోళనకు గురికావొద్దు

గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొస్తాం

గల్ఫ్ దేశాల్లో భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సంయమనం పాటించాలని సూచన

ఇండియన్ ఎంబసీలో ఆయా దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులు అందరూ నమోదు చేసుకోవాలని వినతి

ఏ విధమైన తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా, స్థానిక అధికారులు, అధికారిక మీడియా ప్రకటనల సమాచారం మాత్రమే తీసుకోవాలన్న మంత్రి శ్రీనివాస్



ఇరాన్, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో ఉన్న భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం, భారత విదేశాంగ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని కావున గల్ఫ్ దేశాల్లో ఉన్న ఏపీ ప్రజలు ఆందోళన చెందాల్సిన మిగతా 2లో

## అటల్ జీ ది

# అత్యుత్తమ వ్యక్తిత్వం



- మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు.
- ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.


మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. మిగతా 2లో

# 48 మంది ఇరాన్ నేతలను లేపేసాం : ట్రంప్



ఇరాన్ పై జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన 48 మంది కీలక నేతలను హతమార్చినట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఇరాన్ పై జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన 48 మంది కీలక నేతలను హతమార్చినట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.ట్రంప్ చేసిన ఈ సంచలన ప్రకటన మిడిల్ ఈస్ట్ యుద్ధ గమనాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇరాన్ యొక్క అగ్రశ్రేణి నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని అమెరికా జరిపిన ఈ మెరుపు దాడులు ఆ దేశ సైనిక, రాజకీయ, అణు కార్యక్రమ వ్యవస్థలను మిగతా 2లో



# ఈ హత్య కిరాతకమైన చర్య

అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

ఈ ఘటనను సినికల్ మర్డర్ గా అభివర్ణించిన పుతిన్

ఖమేనీ కుటుంబ సభ్యులు మరియు సైనిక అధికారులు కూడా మృతి

అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అంటూ రష్యా అధ్యక్షుడు లేఖ

ఇది తమ చట్టబద్ధమైన హక్కు అంటూ ఇరాన్ ప్రతీకార హెచ్చరికలు

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని 'సినికల్ మర్డర్' (కిరాతక హత్య)గా అభివర్ణించిన పుతిన్.. ఇది అంతర్జాతీయ చట్టాలను, మానవత్వాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు పుతిన్ మిగతా 2లో

## పనులు సకాలంలో పూర్తి చేయలేకపోతే వెళ్లిపోవాలి



- అమరావతి పనులు ఆలస్యం.. మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం
- త్వరగా పూర్తి చేయాలని, చేయలేకపోతే వెళ్లిపోవాలని అసహనం వ్యక్తం చేశారు.
- పనులు ఆలస్యంపై అక్కడ పని చేస్తున్న ఇద్దరు ప్రతినిధులపై మండిపడ్డారు

అమరావతి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా పూర్తి చేయాలని, మిగతా 2లో

విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ
నిలిచిపోయిన ప్రయాణికులు

మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు.

గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.

అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు.

గల్ఫ్ దేశాల నుంచి ప్రవాస ఆంధ్రులను వెంటనే రప్పించాలని ప్రభుత్వానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డివిజ్ఞప్తి చేశారు

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను

# సురక్షితంగా తీసుకురావాలి

ప్రవాస ఆంధ్రులను వెంటనే రప్పించండి

యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన

కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి

కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

విమానాల నిలిపివేతతో గల్ఫ్ దేశాల్లో చాలా మంది ప్రవాస ఆంధ్రులు చిక్కుకుపోయారని, వారందరినీ త్వరగా రాష్ట్రానికి రప్పించాలని చెప్పారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి మిగతా 2లో

## ఇది రాజకీయ అంశం కాదు... అందరం కలిసి పోరాడదాం



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.
- వైఎస్ జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.78 అడుగులు నిర్మిస్తుంటే.. చంద్రబాబు వచ్చి దాన్ని 41 అడుగులకు కుదించారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని మిగతా 2లో

# అనాధ వ్యక్తికి అంత్యక్రియలు







**డోన్ టౌన్, ఫిబ్రవరి 02,(సీమ కిరణం న్యూస్):** ప్రశాంతి ఎక్స్ ప్రెస్ నందు ప్రయాణిస్తున్న జార్ఖండ్ వాసి సింగదిగిఅనే వ్యక్తి గుత్తి నుండి గుంతకల్ మధ్యన అస్తమా తో చనిపోగా అతనిని డోన్ జి ఆర్ పి పోలీసులు రైల్వే స్టేషన్ నందు అతని జేబులో ఆధార్ కార్డులో గుర్తించి అతను ఝార్ఖండ్ వాసి అని అతని అడ్రస్ చనిపోయిన విషయాన్ని తెలియజేసి వారి బంధువులు ఇద్దరు బత్రిమాన్ దిగి ,సొండత్రియావారి ఇద్దరి సహకారంతో ద్రోణాచలం సేవా సమితిఆధ్వర్యంలో అంత్యక్రియలు చేయండి అని కోరగా స్పందించిన సేవా సైనికులు చనిపోయిన మృతదేహాన్ని తీసుకొని హిందూ సాంప్రదాయం ప్రకారం డోన్ హిందూ స్మశాన వాటికలో అతను దహన సంస్కారాలు ఝార్ఖండ్ వారి పద్ధతులతో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అయిన ఖర్చు లో కొంత భాగం ప్రొద్దుటూరుకు చెందిన వై నారాయణ రెడ్డి కుమారుడు చరణ్ తేజ రెడ్డి భరించారు. ఈ పుణ్య కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు షాదిఖానరాజా గురు స్వామి సతీష్ (పిట్టి)లు మరియు జి ఆర్ పి కానిస్టేబుల్ నరసింహ గారు, బంధువులు వర్ధమాన్ దిగి సొండా త్రియా లు పాల్గొన్నారు

# ప్రజలకు అవసరమైన సహాయం చేయడం బాధ్యత







**డోన్ టౌన్, జనవరి 02,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన మొత్తం రూ.35,97,311/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల పదకొండు రూపాయలు )విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 16 నెలల కాలంలో డోన్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కాల వ్యవధిలో నియోజకవర్గానికి చెందిన మొత్తం 543 మంది లబ్ధిదారులకు రూ.5,11,99,337/- (అక్షరాల ఐదు కోట్ల పదకొండు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు)విలువైన ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం ఎఫ్ ఆర్) ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు.ఆరోగ్య చికిత్సలు, అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు మరియు ఇతర సంక్షేమ కారణాల నిమిత్తం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న దానికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు.భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి







### సిఐటియు డిమాండు

**డోన్ టౌన్, ఫిబ్రవరి 02,(సీమ కిరణం న్యూస్):** ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని పని భారం తగ్గించాలని సెలవులు ఇవ్వాలని మట్టి ఖర్చులు ఇవ్వాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా ల సంఖ్యను పెంచాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు బి.వెంకటేశ్వరమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశా వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లలు లేని పనులు చేయిస్తున్నదని గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేయిస్తున్నారని వివిధ రకాల సర్వేల పేరుతో పని భారాన్ని పెంచి తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేయిస్తున్నారని పండుగలు తుఫానులు వరదలు పరీక్షలతో పాటు ఎన్నికల సందర్భంగా కూడా కనీసం టీఏడీఏలు కూడా చెల్లించకుండా పనులు చేయిస్తున్నారని 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు చెల్లించడం లేదని కార్మికులుగా గుర్తించడం లేదని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడం లేదని అనారోగ్యం పాలైనా కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచడం లేదని 2000 నుండి 5000 వేల జనాభా వరకు చాకిరి చేయిస్తున్నారని సెలవు కావాలంటే అధికారుల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూ వారి ఆరోగ్యాలను కాపాడుతున్న ఆశాల ఆరోగ్యాలను కూడా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని వారు ప్రశ్నించారు. జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించడం ద్వారా మాత్రమే ప్రజారోగ్యానికి భరోసా ఉంటుందని వారు అన్నారు.ఆశా కార్యకర్తలకు 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలి ఆశాల రిక్రూట్మెంట్ లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని పని భారాన్ని తగ్గించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం మార్చి 5న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఈ మేరకు డోన్ కొత్తపేట అర్బన్ పి హెచ్ సి లో డాక్టర్ సల్మా ఖాతుం అనుమతి మేరకు ఫార్మసిస్టు ఆంజనేయులుకి అదేవిధంగా పాతపేట యు పి హెచ్ సి డాక్టర్ మహర్షి అనుమతి మేరకు డేటా ఎంట్రీ ఆపరేటర్ అబ్దుల్లా కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు కమలమ్మ, టి.లక్ష్మి, చంద్రకళ, ఎన్.లక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆస్తి హక్కులకు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం







### కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు

### ఈనెల 9 వరకు రైతులకు

### రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

### కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమము ప్రారంభం

**కల్లూరు, మార్చి 02, (సీమకిరణం న్యూస్) :** రైతుల ఆస్తి హక్కులకు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం కల్లూరు మండలంలోని నాయకల్లు గ్రామంలో కొత్త పట్టదారు పాసు పుస్తకల పంపిణీ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ఈనెల 9 వరకు రైతులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కల్లూరు మండలంలోని నాయకల్లు గ్రామములోని రీ-సర్వే కార్యక్రమం తర్వాత పూర్తి విస్తీర్ణం ఎకరముల 3477.794 సెంట్స్ నకు మొత్తం రైతులకు గల ఖాతాలు 1188, గ్రామానికి మొత్తం ఖాతాలు 1188 లోని ప్రస్తుతం 1033 ఖాతాలకు, కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయము నుండి పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాయకల్లు రెవిన్యూ గ్రామం నందు వ్యవసాయ భూమి కలిగిన రైతులు ప్రక్కన ఉన్న గ్రామాలైన బొల్లవరం, రెమడూరు, పుసులూరు, అనుగొండ, చెట్లమల్లాపురం, కొంగనపాడు, లద్దగిరి మరియు ఉలిందకొండ గ్రామానికి చెందినవారన్నారు. గత రీసర్వే కార్యక్రమంలో నందు సర్వేలో వచ్చిన తప్పులు అయిన ఫోటో/ కులము /మొబైల్ నెంబరు/ ఆధార్ నెంబర్/ 104 ఖాతాలను గుర్తించి వాటిని సరిచేసి మొత్తం 1033 ఖాతాలకు పంపిణీ చేయుటకు పట్టాదారు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. నాయకల్లు గ్రామ రైతులతో పాటు సరిహద్దు గ్రామ రైతులు కూడా ఈ పట్టాదారు పసుపుస్తకముల పంపిణీ నందు తమ కొత్త పాస్ పుస్తకములను స్వీకరించవలసిందిగా కోరారు. ప్రస్తుతం ఈ నెల 02 నుండి 09 వరకు వరకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకములు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ జయశ్రీ, వీఆర్వోలు విజయమనోహర్, శ్రీనివాసులు, మద్దిలేటి, రాజు, సురేష్, ఖా రాజులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంనిర్బంధంతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు

### అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎస్ చాందిని

### ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంగన్వాడీల ఆగ్రహం





**వెల్దుర్తి, మార్చి 02 (సీమకిరణం న్యూస్):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిర్బంధంతో అంగన్వాడీల ఉద్యమాన్ని అడ్డుకోలేరని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎస్ చాందిని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం స్థానికంగా సోమవారం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ల అక్రమ అరెస్టుకు నిరసనగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మరియు ఏఐటియుసి నాయకులు ఎమ్మార్వో కి వినతి అందజేశారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎస్ చాందిని మాట్లాడుతూ మహా ధర్నాకు బయలుదేరుతున్న వర్కర్స్ అండ్ హెల్పర్స్ స్ లను ఎక్కడికి అక్కడ నిర్బంధించారు. రాత్రి అనే బేదం లేకుండా రైల్వే స్టేషన్ దగ్గర్నే కూర్చోబెట్టి వారి వారికి ఎలాంటి వసతులు కల్పించకుండా తిరిగి మా ఊరికి పోతామంటే కూడా వినకుండా బలవంతంగా నిర్బంధించడం జరిగిందన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం గతంలో 42 రోజులు సార్వత్రిక సమ్మె చేసినప్పుడు చర్చలకు పిలిపించి రాబోయే కాలంలో మీ డిమాండ్లను నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కనీసం వేతనం 26 వేల రూపాయలు ఉండాలని సుప్రీంకోర్టు నిర్ణయించిందన్నారు. దాన్ని చెవిలో కూడా వేసుకోవడం లేదన్నారు. ప్రభుత్వం పోరాటమే శరణమని భావించి సామరస్యంగా ఫిబ్రవరి 22 నుండి రిలే నిరాహార దీక్ష చేయడం జరిగిందన్నారు. మార్చి రెండో తేదీ విజయవాడ మహాధర్నాకు బయలుదేరుతుంటే అన్యాయంగా మాకు నిర్బంధించడం జరిగిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అక్రమంగా అరెస్టు చేయడం చాలా అమానుషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు బి మాధవస్వామి మరియు వెల్దుర్తి క్రిష్ణగిరి మండలాల అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : డాక్టర్. శంకర్ శర్మ

**కర్నూలలు స్పోర్ట్స్, మార్చి 02, (సీమకిరణం న్యూస్):** కర్నూలు డాక్టర్స్ కాలనీలో ఉన్న బాష్యం స్కూల్ బ్రాంచ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్నూలులోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈవేడుకలకు డాక్టర్. శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ ను బాష్యం స్కూల్ హెడ్మాస్టర్ ప్రియాంక, ప్రిన్సిపాల్ రాంప్రసాద్ సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ బాష్యం విద్యా సంస్థల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనాలని డాక్టర్. శంకర్ శర్మ సూచించారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో చదువులతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు పౌష్టికాహారంతో పాటు పండ్లు, గుడ్లు తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ప్రతిరోజు ధ్యానం, ప్రాణాయామం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంప్రసాద్, హెడ్మాస్టర్ ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

### మార్చి 2వ నుంచి 20వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి మార్చి, 02 (సీమకిరణం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సంబంధించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్, ఐసిడిఎస్ పిడి లీలావతి దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మార్చి 2వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలలో మహిళలు పాలుపంచుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.

మార్చి 2వ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు, ప్రణాళిక సమావేశం, మిషన్ శక్తి ఓరియంటేషన్, హబ్ ప్లాన్ ఫైనలైజేషన్

3వ తేదిన సైబర్ భద్రత, డిజిటల్ భద్రత అవగాహన (మహిళలు/బాలికలు)

4వ తేదీన రుణా మేళా, బ్యాంకర్స్ ఔట్రీచ్, ఆర్థిక అక్షరాస్యత

5వ గర్భధారణకు ముందు మరియు ప్రసవానికి ముందు రోగ నిర్ధారణ పద్ధతులు కౌమార లైంగిక ఒ పునరుత్పత్తి ఆరోగ్య అవగాహన

6వ తేదిన సురక్షిత మాతృత్వం ం ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన అవగాహన

7వ తేదీన బచావోబేటీ పఢావోం గర్భధారణకు ముందు మరియు ప్రసవానికి ముందు రోగ నిర్ధారణ పద్ధతులు ం మహిళా భద్రతపై సైకిల్ ర్యాలీ

8వ తేదీన మహిళా దినోత్సవ ప్రత్యేకం : సత్కారం, మహిళా నాయకుల సమావేశం , కమ్యూనిటీ భాగస్వామ్యం

9తేదీన మానవహారం, చైల్డ్ హెల్ప్లైన్/కమ్యూనిటీ నాయకుల భాగస్వామ్యం





10వ తేదిన తేదీ పురుషుల కోసం వంట పోటీ, లింగ సున్నితత్వంపై అవగాహన కార్యక్రమాలు

11వ తేది కొత్త తల్లిదండ్రుల కోసం క్విజ్, ఎస్ ఆర్ హెచ్, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు

12వ తేదీన డిగ్రీ పురుష విద్యార్థులకు సానుకూల పురుషత్వ అవగాహన కార్యక్రమాలు

13వ తేదీన మానసిక ఆరోగ్య అవగాహన, గృహ హింస మద్దతు సేవలు (ఓ ఎస్ సి/181/లీగల్ సహాయం) కార్యక్రమాలు

16వ తేదీన మహిళా వ్యవస్థాపకత శిబిరం, నైపుణ్యాభివృద్ధి దిశానిర్దేశ కార్యక్రమాలు

17వ తేదీన కెరీర్ సంప్రదింపులు, నైపుణ్యాభివృద్ధి డ్రైవ్ (యూత్ 18ం), రునామేళా నిర్వహించడం

18వ తేదీన ప్రయోజనాల కోసం యాసిడ్ దాడి నుండి బయటపడిన వారి మ్యాపింగ్, పోష్ యాక్ట్ పై అవగాహన

20వ తేదీన విమోచన, ఏకీకృత నివేదిక (అన్ని థీమ్‌లు) ద్వారా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.

# సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి సునీత





**బుక్కరాయసముద్రం మార్చి 02 (సీమకిరణం న్యూస్) :**బుక్కరాయ సముద్రం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ దాసరి సునీత ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్నది ఎండాకాలం కాబట్టి మండలంలోని గ్రామాలలో తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు తాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తమ దృష్టికి తీసుకువస్తే మండల నిధులతో బోర్లు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు మండల విద్యాధికారులు పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి చదివించాలని అలాగే మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం లో మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలని తెలిపారు అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి విద్యార్థులకు మజ్జిగను అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు 15 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి టీ కాను వేయించి సర్వేకల్ క్యాన్సర్ ను అరికట్టే విధంగా మండల వైద్యాధికారులు కృషి చేయాలని కోరారు అలాగే ఏపీఎం మరియు ఏపీవోలు మండలంలో అక్షరాభ్యాస కార్యక్రమమును విజయవంతం చేయాలని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు మండల అధికారులు వారి వారి నివేదికలు సమర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ , హౌసింగ్ డిఈ రామ్మూర్తి , మండల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విలువిద్య లో రాణించాలి

### నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి



**కర్నూలు ప్రతినిధి మార్చి 02 (సీమకిరణం న్యూస్) :**విలువిద్య లో రాణించాలనీ నారాయణ స్కూలు ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి అన్నారు. గత నెల 20 నుంచి 22 వరకు కర్నూలు ఔట్ డోర్ స్టేడియం లో జిల్లా విలువిద్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి విలువిద్య పోటీలలో ఏ క్యాంపు నారాయణ స్కూలు విద్యార్థులు తుంగని మమతశ్రీ అండర్ -13 లో సిల్వర్ మెడల్, తుంగని రూపాశ్రీ అండర్ -15 లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ మార్చి 11 నుంచి 13 వరకు నూజివీడు లో జరిగే రాష్ట్ర స్థాయి రాణించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ విలువిద్య పురాతన మైన క్రీడ అని, పూర్వం మానవులు వేట కొరకు ఉపయోగించే వారని, నవీన యుగంలో ఒలింపిక్స్ లో వాడుతున్నారన్నారు. ఇటీవల ఆంధ్ర నుంచి జ్యోతి సురేఖ, బొమ్మ దేవర ధీరజ్ ఒలింపిక్స్ లో రాణించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నారాయణ స్కూలు పీ ఈ టి, ఉమ్మడి కర్నూలు జిల్లా విలువిద్య సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య పాల్గొన్నారు.

# ఎర్రచందనం పెంపకంలో మేమే సాటి

### అపరాజిత ఆగ్రోఫామ్స్ వారి అవగాహన సదస్సు






**కర్నూల్ ప్రతినిధి మార్చి 02 (సీమకిరణం న్యూస్) :**కర్నూల్ నగరంలోని స్థానిక బిఏ ఎస్ కళ్యాణ మండపం నందు అపరాజిత అగ్రో ఫార్మ్స్ వారి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపరాజిత అగ్రో ఫార్మ్స్ అధినేతలు శ్రీనివాసరావు, కొండలరావు, మరియు మల్లికార్జునరావుల వారి ఆధ్వర్యంలో ఎర్రచందనం పెంపకంలో ఆంధ్ర రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అత్యాధునిక టెక్నాలజీతో అభివృద్ధి పరిచిన రూట్ కల్చర్ మొక్కలతో ప్లాంటేషన్ చేస్తున్న ఏకైక సంస్థ అన్నారు. మా వెంచర్ లో కొనుగోలు చేసిన వారికి మీ భద్రత మీ సెక్యూరిటీ మా బాధ్యత అపరాజిత నమ్మకానికి నెంబర్ వన్ చిరునామా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖాదర్ వలీ మరియు డైరెక్టర్ సాయి కుమార్ మీడియాతో మాట్లాడుతూ మా అపరాజిత అగ్రో ఫార్మ్స్ నేటి మీ చిరు పెట్టుబడి రేపటికి మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటగా నిలుస్తుందన్నారు మా బ్రాంచ్ లు గుంటూరు, విజయవాడలో ఉన్నాయన్నారు. అదేవిధంగా మా సంస్థ ఆధునిక టెక్నాలజీ ద్వారా అభివృద్ధి పరిచిన రూట్ కల్చర్ మొక్కలు ప్రకృతి వైపరీత్యాలను తెగుళ్లను తట్టుకొని తక్కువ సమయంలోనే అధిక పరిమాణంలో మంచి గ్రేడ్ వచ్చే ఎర్రచందనాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగిన ఈ వంగడాలను అధిక లాభార్జన కోసం మీకు అందుబాటులోకి తెచ్చిన మొట్టమొదటి సంస్థ అని తెలిపారు. ఎర్రచందనం ప్రయోజనాలు మరియు ఎర్రచందనం యూనిట్స్ విభజన పెట్టుబడి, ఆదాయం మరియు ప్రాజెక్టు లొకేషన్ వెంచర్ విశిష్టతలను తెలుసుకోవాలంటే అపరాజిత అగ్రో ఫార్మ్స్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం పెంపకంలో మేమే సాటి

### అపరాజిత ఆగ్రోఫామ్స్ వారి అవగాహన సదస్సు

**కర్నూల్ ప్రతినిధి మార్చి 02 (సీమకిరణం న్యూస్) :** కర్నూల్ నగరంలోని స్థానిక బిఏ ఎస్ కళ్యాణ మండపం నందు అపరాజిత ఆగ్రో ఫార్మ్స్ వారి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపరాజిత ఆగ్రో ఫార్మ్స్ అధినేతలు శ్రీనివాసరావు, కొండలరావు, మరియు మల్లికార్జునరావుల వారి ఆధ్వర్యంలో ఎర్రచందనం పెంపకంలో ఆంధ్ర రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అత్యాధునిక టెక్నాలజీతో అభివృద్ధి పరిచిన రూట్ కల్చర్ మొక్కలతో ప్లాంటేషన్ చేస్తున్న ఏకైక సంస్థ అన్నారు. మా వెంచర్ లో కొనుగోలు చేసిన వారికి మీ భద్రత మీ సెక్యూరిటీ మా బాధ్యత అపరాజిత నమ్మకానికి నెంబర్ వన్ చిరునామా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖాదర్ వలీ మరియు డైరెక్టర్ సాయి కుమార్ మీడియాతో మాట్లాడుతూ మా అపరాజిత అగ్రో ఫార్మ్స్ నేటి మీ ...

# అంగన్వాడీల ద్వారా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు సంతృప్తికరమైన సేవలందించాలి

### మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి

### జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ ని అరకట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి మార్చి 02 (సీమకిరణం న్యూస్) :**అంగన్వాడీల ద్వారా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు సంతృప్తికరమైన సేవలందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సీడీపీఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులతో శాఖ పనితీరుపై డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ...శాఖకు సంబంధించిన సూచికల్లో కర్నూలు జిల్లా చివరి స్థానాల్లో ఉండటం ఆందోళనకరమని పేర్కొంటూ, దీనిని సవాలుగా తీసుకుని పనితీరులో స్పష్టమైన మార్పులు తీసుకురావాలని, ప్రజలు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య పరీక్షలు, గర్భిణీలు, బాలింతలు, 0--6 ఏళ్ల పిల్లలకు సకాలంలో, నాణ్యతతో సేవలు అందించాలన్నారు. తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఇది శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్య, ఆట సామగ్రి వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని ఆదర్శ అంగన్వాడీగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. పెద్ద కడబూరు, ఆస్పరి, మంత్రాలయం, కోసిగి, కౌతాళం, హోళగుంద మండలాల్లో సేవలందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పోషణకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.2 వేల కోట్లు వెచ్చిస్తోందని, ప్రతి అర్హుడికి లబ్ధి చేరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టిన ఈ అంశంపై క్షేత్ర స్థాయిలో బాగా పనిచేసి సేవల నాణ్యతను పెంచాలని డైరెక్టర్ ఆదేశించారు.

**జిల్లాలో టీనేజ్ గర్భధారణలు అరికట్టాలి.**

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ...జిల్లాలో టీనేజ్ గర్భధారణలను పూర్తిగా అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరును గణనీయంగా మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, తక్షణ చర్యల ద్వారా ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించాలని స్పష్టం చేశారు జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల మరమ్మత్తులు మొదటి వారంలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ అంశాలపై ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండవ వారంలో గర్భిణీలు మరియు బాలింతలలో ప్రభుత్వ పథకాలపై, పోషకాహార ప్రాముఖ్యతపై, ప్రజా సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారుల సంతృప్తి స్థాయి పెరగాలని, వారిలో విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉండాలని చెప్పారు. పోషకాహార నాణ్యతపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ గర్భిణీలు, బాలింతలకు అందించే టేక్ హోమ్ రేషన్ (టి ఎచ్ ఆర్ ) సమయానికి అందజేయాలని ఆదేశించారు. పాలు, గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాల నాణ్యతను ముందుగా పరీక్షించి పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో రాజీ పడరాదని హెచ్చరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం ఉదయం 9 గంటలలోపు తప్పనిసరిగా ప్రారంభమవ్వాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో సూపర్వైజర్లు, సీడీపీఓలు ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అంగన్వాడీ వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. టీనేజ్ గర్భధారణలు తగ్గించడమే కాకుండా, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణలో జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మహిళా మరియు శిశు సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌జెడి రోహిణి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, సీడీపీఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్, స్పెషల్ క్యాంప్ ల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి మార్చి 02 (సీమకిరణం న్యూస్) :** రెవెన్యూ క్లినిక్, స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆర్డీఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్, హౌసింగ్, అక్షరాంధ్ర, ఉపాధి హామీ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పి4 తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్, స్పెషల్ క్యాంప్ ల ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో ఇంకా చాలా అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేస్తున్నారని, ఫిర్యాదులకు సంబంధం లేని ఎండార్స్మెంట్ లు ఇస్తున్నారని, అర్జిదారునితో జి ఆర్ ఎ (గ్రీవన్స్ రెడ్రెస్సల్ ఆఫీసర్ ) స్వయంగా మాట్లాడడం లేదు, ఎండార్స్మెంట్ ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటివి జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ అంశానికి సంబంధించి కౌతాళం ఈఓఆర్డీ, ఆదోని డివిజన్‌కు చెందిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఎమ్మిగనూరు ఈఓఆర్డీ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లు, కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, కల్లూరు, బెలగల్, పత్తికొండ తహసిల్దార్ ల వద్ద కేసుల రీ ఓపెన్ శాతం ఎక్కువగా ఉన్నాయని రీ ఓపెన్ శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్ టూ వ్యూ లో వార్డు ప్లానింగ్ సెక్రెటరీ, క్రాంతి నగర్ , ఆదోని 9 రోజుల నుండి అర్జీలు చూడకుండా పెండింగ్ లో ఉంచారని, వారికి నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమిషనర్ వారిని ఆదేశించారు. ఎట్ టూ వ్యూ లో అర్జీలు చూడకుండా పెండింగ్ లో ఉండకూడదని, ఎప్పటికప్పుడు చూడాలన్నారు. ముఖ్యమంత్రి ఏ సమయంలోనైనా మండలాలను నేరుగా సందర్శించవచ్చని, కాబట్టి మండల ప్రత్యేకాధికారులు ఆయా మండలాల్లో జరుగుతున్న అన్ని అంశాలపై పూర్తి పట్టు కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టళ్లు, పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలను మండల ప్రత్యేకాధికారులు తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ప్రతి మండల ప్రత్యేక అధికారి వద్ద మండలానికి సంబంధించిన అన్ని వివరాలతో నివేదిక సిద్ధంగా ఉండాలన్నారు. మండలాల్లో మహిళా శిశు సంక్షేమం, హాస్టళ్ల పరిస్థితి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు సరిగా లేదని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హౌసింగ్ కి సంబంధించి ఆప్షన్--3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో 2 వేల 522 ఇళ్లలో నిర్మాణ లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1457 ఇళ్ల నిర్మాణాల లోపాలను సరిచేయడం జరిగిందని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉగాది నాటికి పూర్తి చేయాల్సిన ఇళ్లను నిర్మించడంలో పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. రూఫ్ లెవెల్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పల్లె పండుగ 2.0 కింద చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలలో భాగంగా ఆస్పరి లో 10 పనులు, కౌతాళం లో 10 పనులు, మంత్రాలయం లో 23 పనులు ఇంకా గ్రౌండింగ్ కాలేదని, 2 రోజుల్లో గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ అసిస్టెంట్ ఇంజనీర్ లను ఆదేశించారు. అనంతరం అక్షరాంధ్ర, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ రెవెన్యూ క్లినిక్, స్పెషల్ క్యాంప్ ల పెండింగ్ దరఖాస్తులు, డ్రాఫ్ట్ పాస్ పుస్తకాల కరెక్షన్ ల అంశం పై కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓ లతో లోతుగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, జిల్లా పిజిఆర్ ఎస్ నోడల్ అధికారి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, హౌసింగ్ పిడి చిరంజీవి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సారా విక్రయదార కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపండి









### నాటు సారా వల్ల కలిగే అనర్థాలను తెలియజేయండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి మార్చి 02 (సీమకిరణం న్యూస్) :** నాటు సార విక్రయదార కుటుంబాల జీవనోపాధికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా నాటుసార కుటుంబాల పునరావాస వ్యూహం మరియు కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో నంద్యాల డిఎస్పీ మంద జావలి అల్ఫోన్స్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, మెప్మా పిడి వెంకట దాసు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారా విక్రయదార కుటుంబాలను పునరావాసం కల్పనలో భాగంగా నవోదయం 2.0 కార్యక్రమం వారి జీవనోపాధి కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏ కేటగిరీలో 19 గ్రామాలు, బి కేటగిరీలో 19 గ్రామాలు, సి కేటగిరిలో 91 గ్రామాలను జిల్లాలో నాటు సారాను పూర్తి స్థాయిలో నివారించడానికి 19 ఫిబ్రవరి 2025 నుండి సెప్టెంబరు 12వ తేది వరకు పకడ్బందీ ప్రణాళిక వారీగా నాటు సారా తయారీని పూర్తి స్థాయిలో తొలగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నాటు సార, కల్తీ నెయ్యి లాంటి ప్రాణాంతకమైన వాటిని చేయడం ద్వారా ప్రజా ఆరోగ్యం పట్ల చెలగాటం ఆడడం వల్లనే మీ మీద కేసులు నమోదవ్వడం జరుగుతోందన్నారు. అలాకాకుండా మీ అంతటా మీరు నాటు సార వదిలేసి ప్రత్యామ్నాయ ఉపాధి వైపు మారడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకూ 222 కుటుంబాలు జీవనోపాధి కల్పించమని కోరడం జరిగిందని, అందులో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి కల్పిస్తామని, మహిళలకు చేతివృత్తులు, కుట్టు అల్లికలు, పేపర్ కప్స్, జ్యూట్ బ్యాగ్స్ తయారీ, మహిళలకు పొదుపు గ్రూపులుగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఎ, మెప్మా పిడిలను కలెక్టర్ ఆదేశించారు. పురుషులకు పశుపెంపకం, తేనటీగ పెంపకం లాంటి జీవనోపాధి మార్గాల దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా సదురు కుటుంబాలకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలను అందజేయాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు నాటు సార విక్రయదార కుటుంబాల జీవనోపాధికి కల్పించాల్సిన సదుపాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి మార్చి 02 (సీమకిరణం న్యూస్) :**అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వచ్చిన ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వేగవంతంగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అధికారుల లాగిన్ లలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని పెండింగ్ లో ఉంచకూడదన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు రీ ఓపెన్ కాకూడదన్నారు. అదే విధంగా ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com